# ప్రేమికులు

ఈ వారం శృంగారకథ

టెలిఫోన్‌లో విశ్వం చెప్పిన వార్త విని వాసంతి ఆనందంతో పొంగిపోయింది.

“కంగ్రాట్యులేషన్స్!” అని విశ్వాన్ని మనస్ఫూర్తిగా అభినందించి ఆ తర్వాత మెల్లిగా అన్నది. “అయినా ఇంత మంచి వార్తను నేరుగా వచ్చి చెప్పకుండా ఫోన్లో చెప్పడం ఏమిటి? ఎంత మంచి బహుమతి మిస్ అయ్యావో!” అంటూ కవ్వింపుగా నవ్వింది.

అయితే వాసంతి కవ్వింపుకు విశ్వం అంతగా ప్రతిస్పందించ లేదు.

“నాకెందుకో ఈ వార్త అంత సంతోషాన్ని కలిగించటం లేదు వాసంతీ!” అన్నాడు.

“అదేమిటి? నీ ప్రమోషన్ వార్త నీకు ఆనందం కలిగించటం లేదా?” ఆశ్చర్యంగా అడిగింది వాసంతి.

విశ్వం దిగులుగా అన్నాడు.

“ప్రమోషన్ ఇచ్చి నన్ను హైదరాబాద్ బ్రాంచి మేనేజరుగా పోస్టు వేశారు.”

వాసంతికి అర్థం అయింది విశ్వం ఎందుకింత నిరాసక్తంగా వున్నాడో. తనను వదిలి వెళ్ళాలని దిగులు.

“జీవితంలో పైకి ఎదగాలంటే ఇలాంటి చిన్ని చిన్న అవరోధాలని భరించాలి డియర్! ఇంత చిన్న వయసులో ఒక బ్రాంచి మానేజర్ స్థాయికి నువ్వు ఎదిగావంటే గర్వకారణం కాదూ?” అని గొంతు తగ్గించి, “నీ కాబోయే భార్యగా నాకూ ఎంత గర్వంగానో ఉంది” అని చెప్పింది వాసంతి.

కాసేపు మాట్లాడి ఫోన్ పెట్టేశాడు విశ్వం. ఆఫీసులో అందరూ విశ్వాన్ని అభినందనలతో ముంచెత్తారు. లక్షల టర్నోవర్ కలిగిన ఒక ప్రైవేట్ కంపెనీలో సేల్స్ ఆఫీసరు విశ్వం. అతని ప్రతిభను, సిన్సియారిటీని గుర్తించిన యాజమాన్యం హైద్రాబాద్‌లో తాము కొత్తగా స్థాపించనున్న బ్రాంచికి అతడిని మేనేజరుగా నియమించింది. ప్రమోషన్ రావడం ఆనందకరమే అయినప్పటికీ హైదరాబాద్ పోస్టింగ్ అంటేనే విశ్వానికి దిగులేసింది. దానిక్కారణం వాసంతి!

విశ్వానికి వాసంతితో పరిచయం దాదాపు సంవత్సరం క్రితం జరిగింది. ఆమె ఒక జాతీయ బ్యాంక్‌లో క్లర్కు. కంపెనీ పని మీద తరచూ ఆ బ్యాంక్‌కి వెళుతూ వుండటంతో వాసంతితో పరిచయం అభివృద్ధి చెంది, ప్రేమగా రూపు దిద్దుకుంది. త్వరలోనే పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయానికి కూడా వచ్చారు. ప్రతిరోజూ ఫోన్లో పలకరించుకోవటం, రెండు మూడు రోజులకు కలిసి సినిమాలకు, పార్కులకు వెళ్లడం ఈ సంవత్సరం రోజుల నుండీ జరుగుతున్నది. విశ్వం, వాసంతిల ప్రేమ గురించి విశ్వం ఆఫీసులో కూడా తెలుసు. ప్రమోషన్ వార్తకు విశ్వం అంతగా ఆనందించకపోవడం వెనుక కారణాన్ని కూడా వాళ్లు వూహించగలిగారు.

బాగా చనువున్న ఒకరిద్దరు మిత్రులు ఆ విషయమే ప్రస్తావించారు.

“హాయిగా పెళ్ళి చేసుకొని, భార్యతో సహా వెళ్లి భాగ్యనగరంలో కాపురం పెట్టెయ్ గురూ!” అని సలహా కూడా ఇచ్చారు.

ఆ సాయంత్రం వాసంతిని కలిసేటంత వరకు విశ్వం అన్యమనస్కంగానే గడిపాడు.

• • •

ఆఫీసు నుండి నేరుగా వాసంతి ఇంటికెళ్లాడు విశ్వం. వాసంతి అతని కోసం ఎదురు చూస్తూ వుంది. ఆనందంగా అతడిని ఆహ్వానించింది. వాసంతి ఒక్కతే వుంటుంది ఆ ఇంట్లో. అప్పుడప్పుడూ ఇలా ఇంటికి రావటం విశ్వానికి అలవాటే.

వాసంతి కాఫీ కలిపి విశ్వానికి అందిస్తూ, “ఇంకా మూడీగానే వున్నావా? ఇలా వుంటే నేనివ్వదలచుకున్న బహుమతి ఇవ్వలేను బాబూ!” అన్నది.

విశ్వం నవ్వాడు. వాసంతి సోఫాలో అతని ప్రక్కనే కూర్చుని, అతని భుజం మీద తల పెట్టి దగ్గరగా ఆనుకుంది. అతని చెవి దగ్గర నోరు పెట్టి— “బహుమతి అక్కర్లేదా మహాశయా?” అని గొణికింది. ఆమె శరీరం పరిమళం అతని మనసుని పరవశానికి గురి చేస్తున్నది. తన శరీరానికి మెత్తగా తగులుతున్న ఆమె గుండెల స్పర్శ శరీరంలో అలజడి సృష్టిస్తున్నది. చీరకు, జాకెట్టుకు మధ్య పచ్చగా మెరుస్తున్న శరీరంపై చెయ్యి వేసి నిమిరాడు. ఆ స్పర్శకు అతన్ని మరింత బలంగా హత్తుకుంది వాసంతి. అతని తలను దగ్గరకు లాక్కొని అతని బుగ్గపై గాఢంగా చుంబించింది. విశ్వం ఆమె నడుం చుట్టు చెయ్యి వేసి ఆమెని తన వళ్లోకి లాక్కొని పెదవులపై ముద్దు పెట్టాడు. పరవశంతో కళ్లు మూసుకుంది వాసంతి. అతని చెయ్యి తన ఎద పొంగులపై తారట్లాడుతుండటంతో చివుక్కున లేచి కూర్చుంది.

“ఏయ్! ఏమిటీ అల్లరి? నేనివ్వదలచుకున్న బహుమతి ఇచ్చేశాను” అన్నది గడుసుగా.

విశ్వం నవ్వాడు:

“ఇదేనా నువ్విస్తానని ఆశపెట్టిన బహుమతి? ఇదైతే చాలాసార్లు ఇచ్చావు గదా! ఇంకా ఏదో స్పెషల్ వుందనుకున్నాను” అంటూ ఆమెని మళ్లీ తన వళ్లోకి లాగాడు. ఆ అల్లరి, చిలిపితనం వాసంతికి సంతోషంగా, ముచ్చటగా వున్నాయి.

“ఇంకా ఏం కావాలో అబ్బాయి గారికి తెలుసుకోవచ్చా?” కవ్వింపుగా అడిగింది అతని గుండెల మీద తలవాల్చి. అతడి

— ఇ.టి. రామారావు

వేతులు ఆమె వీపు మట్టూ బలంగా బిగుసుకొని ఆమెకు వూపిరాడకుండా వేస్తున్నాయి.

"ఇక్కడ కాదు. ఒక్కసారి అలా బెడ్ రూంలోకి వచ్చావంటే ఏం కావాలో చెబుతాను. కాదు కాదు. ఏం కావాలో తీసుకుంటాను" అన్నాడు విశ్వం ఆమె తలలోని మల్లెపువ్వుల పరిమళాన్ని ఆస్వాదిస్తూ.

విశ్వం ఇంత హొరవగా, చనువుగా వుండటం వాసంతికి ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ వుంది. గతంలో ఎన్నోసార్లు తాము ఒంటరిగా కలుసుకున్నా విశ్వం ఏనాడూ హద్దు మీరలేదు. ఈ రోజు ఇలా ప్రవర్తిస్తున్నాడంటే తనకు దూరం కాబోతున్నానన్న ఆలోచనే అందుకు కారణం కావచ్చు. అది మర్చి పోవటానికే ఇలా కొత్త వుత్సాహాన్ని కొని తెచ్చుకుంటున్నాడు.

అతని ఆనందాన్ని, ఉత్సాహాన్ని తను ఎందుకు అడ్డుకోవాలి? విశ్వం తనకు కాబోయే భర్త. ఏనాటికైనా అతనికి అర్పించవలసినదే తన కన్నెతనం! ఇలా ఆలోచిస్తున్నది వాసంతి మనసు. అంతేకాకుండా విశ్వం మాటలు, చేతలు ఆమె శరీరంపై అప్పటికే ప్రభావాన్ని చూపెట్టాయి. తనువు ఏదో కాంక్షతో కాలిపోతూ వుంది. అతన్ని ఇంకా గట్టిగా, బలంగా హత్తుకొని పోవాలని శరీరం ఒకటే అల్లరి.


తన భావాలని, ఆవేశాన్ని బలవంతాన అణుచుకుంటూ అతనికి దూరంగా జరిగి కూర్చుంది వాసంతి. విశ్వం ఆమె వళ్లో తల పెట్టి పడుకున్నాడు.

"మహానుభావా! ఇది హాలు. బెడ్ రూం కాదు. అయినా అబ్బాయి గారికి ఇన్నాళ్ళూ లేని ఆరాటం ఈ రోజెందుకో?" అని అడిగింది.

విశ్వం అలాగే పైకి లేచి తలను ఆమె గుండెల మీద పెట్టాడు. వాసంతి తన రెండు చేతులతో అతని తలను మరింతగా హత్తుకుంది తన గుండెలకు.

"ఏమిటో వాసంతీ! నాకే తెలియని డిప్రెషన్ నాలో చోటు చేసుకుంది. నిన్ను వదిలి వెళ్లాలంటేనే భారంగా, బాధగావుంది" అన్నాడు మెల్లిగా.

"కొద్ది రోజులు అలవాటు పడితే అన్నీ సర్దుకుంటాయి. అయినా అంత వదిలి వెళ్లలేకుంటే ఎంచక్కా మూడు ముళ్లు వేసి



# వెక్కుచెదరని శ్రీదేవి

తాను నటించిన 'లమ్హే', 'జార్ అప్సరా' 'ఫరిస్తే', 'పథర్ కే ఇన్సాన్', 'బంజారన్'

[illegible] సూపర్‌స్టార్ [illegible] 1992 [illegible] శ్రీదేవి [illegible]

నన్ను వెంట బెట్టుకొని వెళితే సరి" అన్నది నవ్వుతూ.

"ఆ ఆలోచన నాకూ వచ్చింది. కాకుంటే బాధ్యతలే అడ్డు వస్తున్నాయి. ఇంటి దగ్గర వున్న చెల్లి పెళ్లి ఈ సంవత్సరం ఎలాగైనా చెయ్యాలి. ఆ తర్వాతే మన పెళ్ళి" అన్నాడు దిగులుగా. విశ్వం సంసార బాధ్యతలు వాసంతికి తెలుసు. అందుకే సంభాషణ మళ్లించాలనుకుంది.

"అవన్నీ మర్చిపొండి. ఈ రోజు నా చేతి వంట మీకు అద్భుతంగా రుచి చూపిస్తాను. రాత్రికి ఇక్కడే భోంచేయండి. రూంకి వెళ్లి ఎనిమిది గంటలకు రండి" అని చెప్పింది వాసంతి. విశ్వం మరోక్కసారి ఆమె పెదవులను ముద్దాడి లేచి నిలుచున్నాడు.

వాసంతి అతడిని సాగనంపుతూ, "రాత్రికి భోజనానికి రమ్మన్నాను కదా అని ఏవేవో ఆశలు పెట్టుకొని రాకండి. భోజనం కాగానే తమరు దయ చెయ్యాలి. అదీ కండిషన్" అన్నది.

విశ్వం నవ్వుతూ వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి ఇద్దరూ మాట్లాడుకుంటూ భోజనం పూర్తి చేసేటప్పటికి పది గంటలయింది. వెళ్తానని విశ్వం అనలేదు. వెళ్లమని వాసంతి చెప్పలేదు. "నేను వెళ్లను అని విశ్వం మొండికేస్తే ఎంత బావుండును" అని వాసంతి మనసు. "నువ్వు వెళ్లొద్దు ఇక్కడే వుండు అని వాసంతి చెబితే ఎంత బావుండును" అని విశ్వం మనసు ఆరాటపడసాగాయి.

ఇద్దరి మనసులు ఆరాటం వల్లబరచటానికా అన్నట్లు హఠాత్తుగా కరెంటు పోయింది.


విశ్వం వాసంతిని తనకు దగ్గరగా లాక్కున్నాడు. అతన్ని బల్లిలా హత్తుకుపోయింది వాసంతి. అతని చేతులు తన శరీరంలో ఎక్కడెక్కడో యథేచ్ఛగా విహరిస్తున్నా అభ్యంతరం చెప్పాలనిపించటం లేదు ఆమెకు. చీకట్లో తన పెదాల కోసం వెదుకుతున్న అతని పెదాలకు తన అధరాలను అందించింది. ఆ గాఢ పరిష్వంగంలో కాలం తెలియటం లేదు ఇద్దరికీ. తమకంతో ఇద్దరి తనువులు తపిస్తున్నాయి. ఆమె వీపుపై చేతులు వేసి బలంగా అదుముకుంటూ, భోజనం కాగానే వెళ్ళిపోవాలని కండిషన్ పెట్టావు. వెళ్లనా మరి!" అన్నాడు చిలిపిగా విశ్వం.

వాసంతి కసిగా అతని పెదవులు కొరుకుతూ, "చంపేస్తాను" అన్నది.

విశ్వం ఆమెను అలాగే ఎత్తుకొని బెడ్ రూంలోకి నడిచాడు. అతడిని అడ్డుకునే ప్రయత్నం ఏ మాత్రం చెయ్యలేదు వాసంతి. మధ్య రాత్రిలో ఎప్పుడో కరెంటు వస్తే గది మూల పడివున్న తమ దుస్తులను చూసి ఇద్దరూ ఫక్కున నవ్వుకున్నారు. నవ్వులతో నిట్టూర్పులతో ఆ రాత్రి ఇద్దరికీ అయ్యింది.

● ● ●

వారం రోజుల తర్వాత విశ్వం రిలీవ్ అయి హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఈ వారం రోజుల్లో ఒక్క రోజు కూడా వృథా పోనీకుండా మన్మథ సామ్రాజ్యాన్ని యథేచ్ఛగా ఏలుకున్నారు విశ్వం, వాసంతిలు. భారమైన మనసుతో ఆమె దగ్గర వీడ్కోలు తీసుకొని రైలు ఎక్కాడు విశ్వం. తన శరీరం నుండి



ప్రాణం వేరైనంతగా గిలగిలలాడింది వాసంతి.

కాలం ఎంతో భారంగా గుడుస్తున్నది వాసంతికి. ఆఫీసు నుండి ఇంటికి రాగానే ఆ ఇంట్లోనే తను, విశ్వం కలిసి స్వర్గం పంచుకున్న క్షణాలు గుర్తుకొచ్చి రాత్రిళ్లు నిద్రలేమితో అలమటించేది. ప్రతివారం అతని దగ్గర నుండి వస్తున్న ఉత్తరాలు ఆమె మనసుకు ఎంతో స్వాంతన చేకూర్చేవి.

మూడు నెలలు గడిచాయి. విశ్వం సారధ్యంలో అక్కడి బ్రాంచి వూహాతీతంగా పురోగమించింది. కంపెనీ సాధిస్తున్న ప్రగతిని అంకెల్లో చూస్తున్న ఆ కంపెనీ యం.డి. శశిధరరావు మనసులో విశ్వం పట్ల సదభిప్రాయం ఏర్పడింది. అతని నిజాయితీ, సమర్ధత ఆయనను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ క్షణంలోనే ఆయన మనసు ఒక నిర్ణయాన్ని తీసుకుంది. ఎక్కువ ఆలస్యం చేయకుండా తన నిర్ణయాన్ని విశ్వంతో చెప్పాడు.


"చూడు విశ్వం! నా ఒక్కగానొక్క కూతురు వందన. బి.ఏ. పూర్తి చేసింది. నాతో పాటు ఆమెను చాలా సార్లు చూసి వుంటావు గనుక అందమైనది అని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. నా కూతురిని, ఈ కంపెనీని నీ చేతుల్లో పెట్టి నిశ్చింతగా విశ్రాంతి తీసుకోవాలన్నది నా అభిమతం. ఏమంటావు?" అని ప్రశ్నించాడు.

అలాంటి ప్రస్తావన ఏ మాత్రం వూహించని విశ్వం ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. కొన్ని లక్షల ఆస్తికి అధిపతి శశిధరరావు గారు. అలాంటి వ్యక్తికి అల్లుడు కావడం అంటే సామాన్యమైన విషయం కాదు. పైగా వందన చాలా అందంగా వుంటుంది. అలాంటి స్త్రీని భార్యగా పొందడం అంటే అదృష్టమే!

విశ్వం వెంటనే సమాధానం చెప్పలేక పోయాడంటే అందుకు కారణం అతని మనసులో వాసంతి మెదలటమే!

తను వాసంతిని ప్రేమించాడు. పెళ్లి కూడా చేసుకోవాలని కలలు కంటున్నాడు. ఆమెతో శరీర సంపర్కం కూడా పెట్టుకున్నాడు. ఆస్తికీ, అంతస్తుకు ప్రలోభపడి వందనను చేసుకుంటే వాసంతికి ద్రోహం తలపెట్టినట్లే కదా!

కాని ఇలాంటి అవకాశం జీవితంలో మళ్లీ వస్తుందా? దీన్ని చేజేతులా వదులుకుంటే ఆ



కాబోయే భార్యగా వందనతో రోజులు ఆనందంగా దొర్లిస్తున్నాడు విశ్వం. వాసంతి అతని జ్ఞాపకాల నుండి క్రమక్రమంగా దూరం కాసాగింది.

వాసంతికి తన ఆఫీసు స్టాఫ్ ద్వారా విశ్వం వందనతో తిరుగుతున్నాడని తెలిసింది. ఆమె తర్వాత పశ్చాత్తాప పడవలసి రాదా! వందనను చేసుకుంటే భవిష్యత్తు అంతా స్వర్గం అవుతుంది. వాసంతిని చేసుకుంటే మధ్య తరగతి బ్రతుకే గతి.

ఇలాంటి ద్వంద్వ ఆలోచనలతో చాలా రోజులు గడిపాడు విశ్వం. చివరికి అతను శశిధరరావు నిర్ణయానికి తలవంచాడు. కొద్ది కాలం పోయాక వాసంతి తనను మరిచి పోయి వేరొకరిని వివాహం చేసుకొని జీవితంలో సెటిల్ అవుతుందని సరిపెట్టుకున్నాడు. అప్పటి నుండి వాసంతికి ఉత్తరాలు వ్రాయటం కూడా తగ్గించుకున్నాడు.

మనసు బద్దలైంది. జీవితం మీద ఒక విధమైన విరక్తిని పెంచుకొని రోజులు నిరాసక్తంగా దొర్లిస్తున్నది. అలాంటి పరిస్థితులలో ఆమెకు పరిచయం అయ్యాడు పవన్ కుమార్! ఆమె పని చేస్తున్న బ్యాంకికి హెడ్ క్యాషియర్‌గా వచ్చాడు అతను. చాలా సరదా మనిషి. అతను ఎక్కడుంటే అక్కడ సందడి, నవ్వులు. వాసంతి పట్ల ఆకర్షితుడైనాడు పవన్‌కుమార్. ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. అతని పరిచయంలో వాసంతి తన మనసులోని వ్యధను, వేదనను మర్చిపోయి హాయిగా నవ్వడం అలవాటు చేసుకుంది. అతి కొద్దికాలంలోనే ఆమె మనసుకు దగ్గరయ్యాడు పవన్‌కుమార్. విశ్వం తనను మరిచిపోయి వేరొకరితో వివాహానికి సిద్ధపడినప్పుడు తానెందుకు వేరొకరితో జీవితం పంచుకోకూడదు అనే భావం ఆమెలో చోటు చేసుకోవడంతో పవన్‌కుమార్‌ని తన జీవితంలోకి ఆహ్వానించింది.

వాసంతి పవన్‌కుమార్ అనే వ్యక్తిని వివాహమాడనున్నదని తెలుసుకున్న విశ్వం, "ఈ ఆడవాళ్ళు ఇంతే! ప్రేమించిన వాడిని సునాయాసంగా మర్చిపోయి మరొకరితో ఆనందంగా కాపురం చేయగల సమర్ధులు" అని సరిపెట్టుకున్నాడు.

ప్రతి మనిషీ తన తప్పుల్నీ, బలహీనతలనీ సమర్ధించుకోటానికి అవసరమైన వాదనలను, కారణాలను సమకూర్చుకునే వుంటాడు.

విశ్వం, వాసంతి ఇద్దరూ ఆ కోవకి చెందిన వ్యక్తులే!

●



## నదీమ్ శ్రావణపేయం

ఇప్పుడు మ్యూజికల్‌గా దేశమంతటా 'నదీమ్' శ్రావణ్' గాలి వీస్తోంది. 'ఆషికీ' హిట్ అవడంతో ఈ యువ జంట సమకూర్చిన స్వరాలు, బాణీలు ఎంతగానో ప్రధాన పాత్ర వహించాయి. అయితే, దీన్ని నదీమ్‌శ్రావణ్‌ల విజయంగా అప్పట్లో ఎవరూ గుర్తించలేదు. కొంతమంది దీన్ని గాలివాటు విజయంగా కూడా వ్యాఖ్యానించారు. కాని, ఆ తర్వాత 'సాజన్' ఈ మాట తప్పు అని నిరూపించింది. ఆ మాటకొస్తే ఈ రోజు ఎక్కడవిన్నా నదీమ్ శ్రావణ్‌ల పాటలే! ఈ జంట సంగీత దర్శకత్వం వహించిన చిత్రాల కోసం బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు కూడా పోటీపడుతున్నారు.